# వెనిస్ వర్తకుడు



## విలియం షేక్స్పియర్



ప్రజాశక్తి బుక్‌హౌస్

# వెనిస్ వర్తకుడు

## విలియం షేక్స్‌పియర్

తెలుగు

## లక్ష్మీకాంత మోహన్

ప్రజాశక్తి బుక్‌హౌస్

*ఎమ్‌హెచ్ భవన్, ప్లాట్ నెం. 21/1, అజామాబాద్, ఆర్‌టిసి*

*కళ్యాణమండపం దగ్గర, హైదరాబాద్-20. ఫోన్ : 040 -27660013*

90608

ప్రజాశక్తి ప్రచురణ సంఖ్య : 1287

ప్రజాశక్తి ప్రథమ ముద్రణ : జూలై, 2013

వెల : ₹. 50

ప్రతులకు

**ప్రజాశక్తి బుక్‌హౌస్**

**1-1-187/1/2, చిక్కడపల్లి, హైదరాబాద్-20. ఫోన్ : 27608107**

బ్రాంచీలు

**హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి, ఖమ్మం,**
**హన్మకొండ, నల్గొండ, గుంటూరు, ఒంగోలు**

ముద్రణ

**ప్రజాశక్తి డైలీ ప్రింటింగ్ ప్రెస్, హైదరాబాద్**

# ఈ నాటకంలోని పాత్రలు

| | | |
|---|---|---|
| వెనిస్ డ్యూకు | | |
| మొరాకో యువరాజు<br>ఆరగాన్ యువరాజు | | పోర్షియాను పెండ్లాడ గోరేవారు. |
| ఆంటనియో | : | వెనిస్ వర్తకుడు |
| బసానియో | : | అతడి మిత్రుడు,<br>పోర్షియాను పెళ్ళాడగోరేవాడు |
| సాలనియో<br>శాలరియో<br>గ్రాషియానో | | ఆంటనియో, బసానియోల మిత్రులు |
| లారెంజో | : | జెస్సికా ప్రియుడు |
| షైలాక్ | : | యూదుడు |
| ట్యూబల్ | : | యూదుడు; అతడి మిత్రుడు |
| లాన్సెలాట్ గొబ్బో | : | విదూషకుడు; షైలాక్ నౌకరు |
| వృద్ధ గొబ్బో | : | అతడి తండ్రి |
| బాల్తజార్, స్టీఫనో | : | పోర్షియా నౌకర్లు |
| పోర్షియా | : | ఒక వారసురాలు |
| నెరిస్సా | : | ఆమె దాసీ |
| జెస్సికా | : | షైలాక్ కూతురు |

ఇంకా సరదారులూ, ఆఫీసర్లూ, జైలరూ, ఇతర అనుచరులు

కథ జరిగే స్థలం : వెనిస్, బెల్మొంటులు.

# మొదటి అంకం

## మొదటి రంగం : వెనిస్ నగరంలో ఒక వీధి

**(ఆంటనియో, శాలరియో, సాలనియో ప్రవేశం)**

ఆంటనియో : అసలు నాకింత విచారంగా యెందుకుందో నిజంగా బోధపడడం లేదంటే నమ్మండి. అది నాకు విసుగు పుట్టిస్తుంది: మీకూ విసుగు పుట్టిస్తూందని మీరంటున్నారు. కాని యింతకీ అదెలా వచ్చిందో, యెందుకొచ్చిందో యెక్కడ పుట్టిందో మాత్రం నాకర్థం గావడంలేదు. అసలీ విచారంలో నాకు మతిగూడా పోయి నేనెవర్నో నేను తెలిసికోవటమే నాకు కష్టంగావుంది.

శాలరియో : నీ మనస్సంతా సముద్రంమీద పడి కొట్టుకొంటూంది. ఎందుకంటే నిండా సరుకుల్తో నీ పడవలు సముద్రం మీద, వీధుల్లో హుందాగా పెద్దమనుషులు నడచినట్లు – చిన్న చిన్న బాపతును చిన్న చూపు చూస్తున్నట్లుగా తెరచాపల హోరులో ఝుమాయించి నడుస్తున్నాయి. అదీ అసలు సంగతి.

సాలనియో: చూడండీ, నాకే గనక అలాంటి వ్యాపారం విదేశాల్లో వుండివుంటే, నా హృదయంలో సగ భాగం ఆ వ్యాపారంమీదే వుండేదంటే నమ్మండి. గాలి యెటు వీస్తుందో యెలా వీస్తుందో తెలుసుకోటానికి గడ్డిపరకలు త్రుంచి గాలిలోకి వదలి చూస్తుండే వాణ్ణి. ఓడ రేవులకు, వారధి స్తంభాలకూ, లంగరు స్థలాలకూ సంబంధించిన పటాలు చూస్తుండేవాణ్ణి. ఇకను నా వ్యాపారానికి దెబ్బ

గొడుతుందని నాకు అనుమానం కలిగించిన దాన్ని దేన్ని చూసినా తప్పకుండా విచారం కలిగి తీరేది.

శాలరియో: యిక నా సంగతంటారా పెద్ద గాలి అనేది సముద్రం మీద ఎంత నష్టం కలిగించగలుగుతుందో అనేదాన్ని తలచుకొంటేనే నాకు కాళ్ళు చల్లబడేవి. ఇసుక గడియారం ముఖం పెట్టి గంటలు లెఖ్ఖ బెడుతూ కూచోను. సముద్రంలో ఇసుకదిబ్బల్ని గురించీ, మెరకల్ని గురించి ఆలోచిస్తాను. నా పడవ ఆ దిబ్బలకూ మెరకలకూ పట్టి మునిగిపోతుందేమోనని భయపడతాను. చర్చికి పోవాల్సి వచ్చి ఆ రాతి కట్టడాన్ని చూడటం తటస్థిస్తే దాన్ని గురించే నేను ఆలోచించను. సముద్రంలోని రాతి మిట్టలకు తగిలి నా పడవ పగిలిపోవచ్చుననీ, నా వ్యాపార సరుకులన్నీ నీళ్ళపాలవుతాయనీ, నా పట్టు తెరచాపలు పగిలిపోతాయనీ భయపడుతాను. ఒక్కమాటలో చెప్పాలంటే యింతకు ముందు అంత విలువ గల వస్తువు యింత విలువ లేకుండా ధ్వంసమయిందా అని విచారిస్తాను. అలాంటిది ఆలోచించే అవకాశమే దొరికితే విచారం కలగదా మరి? చూడండీ, ఆ సంగతి నాకు చెప్పనేవద్దు ! అదంతా నాకు తెలుసు. ఆంటనియో తన వ్యాపారసరుకులేమై పోతాయోనని విచారంగా వున్నాడు.

ఆంటనియో : నా మాట నమ్మండి. అది నిజంగాదు. ఆ బాధ నాకు లేనందుకు అదృష్టవంతుణ్ణి.కేవలం యే ఒక్క పడవలో గూడ నా సరుకులు లేవు. యే ఒక్కచోటికీ మాత్రమే నా పడవలు పోవటం లేదు. అంతేగాదు. యీ సంవత్సరపు లాభనష్టాలమీదే నా ఆస్తీ అంతా యేమీ ఆధారపడిలేదు. కనక నా సరుకుల్ని గురించి నాకేమీ దిగులూ చింతా లేదు.

సాలనియో: అయితే మరి యేదో ప్రేమకలాపంలో మునిగున్నావు.

ఆంటనియో : ఛీ, ఛీ!

సాలనియో : ప్రేమ గూడా గాదా? అయితే ఇక నీకు ఉల్లాసంగా లేదు గనుక విచారంగా వున్నావని అనుకోవాలి. ఇటు తిరిగీ ఇక నీకు విచారంగా లేదు గనుక నువ్వు అనాయాసంగా నవ్వనూ వచ్చు: దుముకనూ వచ్చు: ఉషారుగా వుండనూ వచ్చు. చూడు, ప్రకృతి అనేది వింత మనుషుల్ని సృష్టించింది. అందులో కొందరు కారణం లేకుండానే నవ్వగలరు. మరికొందరు ఎంత నవ్వు పుట్టించే కారణమున్నా వాళ్ళ ముఖంలో నవ్వే యెన్నడూ అగుపించదు.

(బసానియో, లారెంజో, గ్రాషియానో ప్రవేశం.)

అదుగో మీ బంధువు గ్రాషియానో, లారెంజోలు ఇటే వస్తున్నారు. యిక శెలవు. నీకు మంచి సావాసం దొరికిందిక.

శాలరియో : నీకు వుషారు పుట్టించే దాకా వుండే వాణ్ణి మాకంటే అర్హులైన మిత్రులు రాకున్నట్లయితే.

ఆంటనియో: నాదృష్టిలో మీ యోగ్యత తక్కువైందేమీ గాదు. మీకేదో తొందరపనుండి యిది అవకాశం తీసుకొని వెళ్తున్నారు.

శాలరియో : నమస్కారమండీ.

బసానియా : మీ యిద్దరికీ నమస్కారం. మనం నవ్వుకొని ఆడుకొని పాడుకొనేదెప్పుడు? ఎప్పుడంటారు? మీరేదో కొత్తవాళ్ళ లాగా అయిపోతున్నారు సుమా. యిక అది అలా జరగాల్సిందేనా?

శాలరియో : నీ కెప్పుడు తీరితే అప్పుడు వేము సిద్ధం.(శాలరియో , సాలనియోల నిష్క్రమణ)

లారెంజో: మీకు ఆంటనియోగారు కనిపించారు గనక, మేమిద్దరం ఇకవెళ్తాం బసానియోగారూ. కాని భోజనసమయానికి మనమెక్కడ కలుసుకోవాలో మాత్రం బాగా గుర్తుంచుకోండి.

బసానియో – ఓ తప్పకుండా.

గ్రాషియానో: నువ్వేమీ ఉల్లాసంగా లేవే ఆంటనియో ? ప్రాపంచిక వ్యవహారాల్ని గురించి నువ్వు అతిగా ఆలోచిస్తావు. అతి ఆలోచన అతి నష్టం. నువ్వు యెంతో మారిపోయావంటే మాటనమ్ము.

ఆంటనియో: ప్రపంచాన్ని నేను ప్రపంచంలాగానే చూస్తాను గ్రాషియానో! అంటే అదొక నాటకరంగం నా దృష్టిలో. దాని మీద ప్రతివాడూ తన పాత్ర నిర్వహించాలి. అందులో నా వంతు విచారకర పాత్ర నిర్వహించటం.

గ్రాషియానో : మూలుగుల్తో గుండె చల్లబడి చీకిపోయేదాని కంటే సారాతో గుండె వేడెక్కటం మంచిదంటాను: సంతోషంతో పగలబడి నవ్వుతూ అల్లరిచిల్లరి పనులు చేయటం మంచిదంటాను. వేడిరక్తం వున్న మనిషి అసలు బోడిగుండు తాతలాగా యెందుకు మునగదీసుకొని కూచోవాలంట, మేలుకొని వున్నప్పుడు మత్తుగా ఎందుకుండాలి? చిర్రుబుర్రుమంటూ కామెర్ల రోగమెందుకు తెచ్చుకోవాలి ? ఆంటనియో అసలు సంగతేమిటో చెపుతావిను. నువ్వంటే నాకు ప్రేమవుంది. అదే నన్నిలా మాట్లాడిస్తూంది. చూడూ, లోకంలో ఒక తరహా మనుషులున్నారు. పారుదలలేని గుంటల్లోని నీటిమీద మడ్డి తెట్టలు గట్టినట్లు వాళ్లముఖాలు కళాకాంతులు లేకుండా అలా మడ్డితెట్టలు కట్టి వుంటాయి. తాము వివేకవంతులమనీ, విజ్ఞులమనీ, పెద్ద బుర్రగలవాళ్ళమనీ యితరులు అనుకొనేందుకు కావాలని ముఖం బిగదీసుకొని గంభీరంగా వుంటారు. “ఇదుగో నేను అఖండమైన తెలివితేటలు గలవాణ్ణి. నాది దైవవాక్కు. నేను మాట్లాడితే ముత్యాలూ నవ్వితే నవరత్నాలూ రాల్తాయి!” అని చెపుతున్నట్లుంటాయి వాళ్ళ ముఖాలు. ఆ బాపతులు నేనెరుగుదును. పల్లెత్తి వాళ్ళేమీ మాట్లాడకుండా వుండటమే వాళ్ళకి పెద్ద తెలివితేటలు గలాళ్లనే పేరు తెచ్చింది. ఎందుకంటే వాళ్ళు నోరు విప్పితే అంతా గబ్బు కంపే. ముక్కు

మూసుకోవాల్సుంటుంది. సరే ఈ విషయం గురించి మరోసారి వివరంగా చెపుతాలే. కాని, ఒక్కమాట. పేరుకోసమని మాత్రం నువ్వు వాళ్ళలాగా బిర్ర బిగుసుకోమాకు. రా, లారెంజో. పోదాం రా, శెలవు. భోజనమైనాక నా బోధ ముగిస్తాలే.

లారెంజో: సరే. భోజన సమయం వరకూ మిమ్మల్ని విడిచి వెళ్తాం. నేనూ ఆ మూగ విజ్ఞుల్తో జమే. ఎందుకంటే గ్రాషియానో నన్నెప్పుడూ మాట్లాడనివ్వడు.

గ్రాషియానో : భేష్. యింకా రెండు సంవత్సరాలు నా సావాసం చెయ్యి. ఆ రెండు సంవత్సరాలు గడిచేసరికి నీ గొంతునే నువ్వు గుర్తుపట్టకుండా చెయ్యగల్ను.

ఆంటనియో : శెలవు. అయితే ఇక నేను లొడలొడ వాగుతాలే.

గ్రాషియానో : మంచిది. యెందుకంటే మౌనం అనేది ఆవుదూడలకీ అమ్ముడుపోని ఆడవాళ్ళకీ తగింది. (గ్రాషియానో లారెంజోల నిష్క్రమణ.)

ఆంటనియో : ఆ మాటలకేమన్నా అర్థముందా?

బసానియో: గ్రాషియానో మామూలుగానే యెప్పుడూ వట్టి అర్థంలేని చెత్త మాట్లాడుతుంటాడు. అంత చెత్తవాగుడు మనుషులు ఈ వెనిస్ మొత్తంలో ఎవరూలేరు. అతడి వాదంలో పస యెలా వుంటుందంటే బండెడు వూకలో వొక్క బియ్యపుగింజ లాగా వుంటుంది. ఆ గింజకోసం నువ్వు ఆ బండెడు వూకనీ కుల్లగించి వెతుకుతావు. తీరా ఆ గింజ కనబడేసరికి బ్రహ్మాండమవుతుంది. ఇంతాచేస్తే ఆ గింజ నీ శ్రమలో ఎన్నోవంతు? కొండని తవ్వి ఎలుకని పట్టటమంటే యిదే.

ఆంటనియో: అది సరేలే. అదలావుంచు. నువ్వు వొకామె దగ్గరికి రహస్యంగా వస్తానని ప్రమాణం చేశాననీ ఆ విషయన్ని గురించి నాకు ఇవాళ చెపుతాననీ అన్నావు గందా. ఆమెవరో చెప్పు.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Venis+Varthakudu**

* * *